తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
10 సెప్టెంబర్ 2025
పేజీలు : 08



## గిరిజన సంక్షేమ శాఖలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎల్‌హెచ్‌పిఎస్ నేతలు..



**మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** అధ్యక్షమహబూబాబాద్ జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఎల్ హెచ్ పి ఎస్ నేతలు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ ను కలిసి మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలలో అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ లు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వార్డెన్ లకు సాధారణ బదిలీలు కావడం జరిగిందని ఆ బదిలీలలో బి సక్రు బానోత్ కిషన్ బాబు హరి సింగ్ హీరాసింగ్ నర్సయ్య వార్డెన్ పద్మ తిరుమల రావు జూనియర్ అసిస్టెంట్ సోమణి లతో పాటు కొంతమంది ఉపాధ్యాయులు వార్డెన్ లు తమకు బదలి అయిన ప్రదేశాలకు వెళ్లకుండా అక్రమ మార్గంలో డిప్యూటేషన్ పేరుతో అక్రమ సంపాదన కోసం గతంలో పనిచేసిన పాఠశాలలోనే పనిచేస్తున్నారని కొంతమంది వార్డెన్లు అక్రమ డిప్యూటేషన్ లను పొంది ఉన్నారని వీరి యొక్క అక్రమ డిప్యూటేషన్ లను వెంటనే రద్దుచేసి వారికి బదిలీ అయిన ప్రదేశాలలో పంపించాలని వారు కోరారు భవిష్యత్తులో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కమిషనర్ లను కలిసి మహబూబాబాద్ జిల్లాలో జరుగుతున్న అక్రమ డిప్యూటేషన్ల తో పాటు వివిధ అవినీతి అక్రమాల గురించి రాష్ట్రస్థాయి అధికారులను కలిసి వినతి పత్రలు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీ నాయక్, ధరావత్ హాతి రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క.



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం వెంకట పూర్ మండలంలో సింగారకుంటపల్లె కొత్త గ్రామ పంచాయతీ భవనం అంచనా 20 లక్షలు, నర్సాపూర్‌లో అంతర్గత సిసి రోడ్లు (08 వర్క్స్) అంచన 40 లక్షలు, నారాయణగిరి పల్లి అంగన్‌వాడి భవనం అంచనా 12 లక్షల నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలసి శంకుస్థాపన, నారాయణగిరి పల్లి లో అంచన 45 లక్షల టి నిర్మించిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ (09 వర్క్స్) పనులను ప్రారంభించారు. ఈ సందర్భంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత మిగతా 12లో..

## అబద్ధాల అంబాసిడర్‌గా మారిన కేటీఆర్

- మైదం మహేష్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదు
- జీతం ప్రాసెస్‌లో నిర్లక్ష్యం చేసిన ఇద్దరు సిబ్బందిని ఇప్పటికే విధుల నుండి తొలగించారు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** అబద్ధాల అంబాసిడర్‌గా కేటిఆర్ మారాడని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. మైదం మహేష్ జీతం ఆలస్యానికి ప్రభుత్వానికి సంబంధం లేదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ మాట్లాడుతూ ఈ నెల 3 వ తేదీన ములుగు మున్సిపాలిటీ లో మల్టి పర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న మైదం మహేష్ పురుగుల మందు తాగి మృతి చెందాడు ఈ మరణాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం కేటీఆర్ వాడుకోవడం సిగ్గుచేటు అని టీఆర్ఎస్ హయాంలో పారిశుద్ధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు రాక సమ్మెలు చేసిన రోజులు ప్రజలు మరిచిపోలేదు. సిరిసిల్ల నుంచి సిద్దిపేట దాకా కలెక్టరేట్ల ఎదుట సఫాయి అన్నలు నిరసనలు చేస్తే పట్టించుకోని మీరు, నేడు మోసలి కన్నీరు కారిస్తే కార్మికులు నమ్మే పరిస్థితి లేదు. పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న వేలాది పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతి నెల జీతాలు చెల్లించడం జరుగుతుంది ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ విధానాన్ని ప్రవేశపెట్టి, జీతాలు ఆలస్యం కాకుండా సమయానికి చెల్లించేలా చర్యలు తీసుకావడం జరిగింది అని మీ హయంలో ఎప్పుడు జీతం వస్తుందో తెలియక ఇబ్బంది పడిన 50 వేల మందికి పైగా ఎం.పీ.డబ్ల్యూ కార్మికులకు ఇప్పుడు ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు అందుతున్నాయి అని ఆయన అన్నారు. ములుగులో మైదం మహేష్ జీతం ఆలస్యం కావడంలో ప్రభుత్వ తప్పిదం లేదు. జీతం ప్రాసెస్ చేసే సమయంలో స్థానిక పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వలన రెండు నెలల వేతనం ఆలస్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి, ములుగులో వందలాది మందికి జీతాలు సమయానికి అందాయి. మహేష్ విషయంలో మాత్రమే ఇలాంటి నిర్లక్ష్యం జరిగింది, అది కూడా స్థానిక సిబ్బంది పొరపాటుతో జరిగింది. బాధ్యులపై తక్షణ చర్య తీసుకొని పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి, బిల్ కలెక్టర్‌ను విధులనుంచి తొలగించడం జరిగింది మైదం మహేష్ కుటుంబానికి పరిహారం అందించడం జరిగింది. కింది స్థాయి సిబ్బంది కారణంగా మైదం మహేష్ జీతం ఆలస్యం అయ్యింది తప్ప బడ్జెట్ లేక కాదని జీతం అందుకున్న మిగిలిన కార్మికులు, కార్మిక నాయకులు స్పష్టం చేశారు. ములుగు నూతన మున్సిపాలిటీగా మిగతా 12లో..

## ముగ్గురు నిందితుల రిమాండ్




**లకెట్టిపేట, సెప్టెంబరు 09 (జనం సాక్షి) :** లక్షెట్టిపేట పట్టణంలోని సత్యసాయి నగర్ కు చెందిన ఆవునూరి అక్షయ్ కుమార్, ఆవునూరి సంజయ్ కుమార్, ఆవునూరి విజయ్ అనే ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించడం జరిగింది. నిందితుల్లో ఒకడైన ఆవునూరి అక్షయ్ కుమార్ అదే వాడలో ఉండే ఒక అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తూ వెంబడించేవాడు. బాధితురాలు గత ఏడాది నిందితుడు అక్షయ్ కుమార్ పై ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయింది. కొద్దీ రోజుల తర్వాత కేసు రాజీ పడాలని బెదిరించగా మళ్ళీ పోలీసు స్టేషన్లో కేసు పెట్టింది. తనపై మళ్ళీ కేసు నమోదు చేయడం జరిగింది. బాధితురాలు పెట్టిన రెండు కేసులు రాజీ కావాలని చెప్పినా రాజీ కావడం లేదని తండ్రి కూతురును చంపితే కేసు ఉండదు అని భావించిన నిందితుడు నిన్న రాత్రి తన ఇద్దరు సోదరులతో కలిసి బైక్ పై బాధితురాలి ఇంటికి వెళ్లి నిందితులు వెంట తెచ్చుకున్న కర్రలతో బాధితురాలిని, అదేవిధంగా వాళ్ళ తండ్రి లకావత్ రవీందర్ ను కర్రలతో కొట్టి చంపే ప్రయత్నం చేయగా ఇంట్లో ఉన్న బాధితురాలి తల్లి కేకలు వేయడంతో నిందితులు అక్కడినుండి పరార్ అయ్యారు. ఇట్టి గొడవ విషయమై బాధితురాలు పిర్యాదు చేయగా ఎస్సై సురేష్ ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి నిందితులను పట్టుకొని కోర్టులో హాజరు పరచి రిమాండుకు తరలించారు. కొన్ని రోజులనుండి ఇట్టి కేసు లో నిందుతులు చిల్లరగా ప్రవర్తిస్తూ మద్యానికి బానిసై బాధితురాలిని రొడ్డు మీద వెంబదించి వెక్కిలి చేష్టలు చేస్తూ ఏడిపించేవాడని తెలిసింది.ఇలాటి ప్రవర్తన ఎవరుచేసిన, రోడ్డుపై వెళ్లే మహిళలు పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన చట్ట వ్యతిరేక చర్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రాత్రివేళలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం మత్తులో చట్ట వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకుండా తల్లిదండ్రులు బాధ్యతగా చూసుకోవాలని లక్షెట్టిపేట ఎస్సై. సురేష్ తెలిపారు.

## శ్రీ కాళోజీ తెలంగాణ ప్రజలకు ఆదర్శప్రాయం



**నెరడిగొండ సెప్టెంబర్9(జనంసాక్షి):** శ్రీ కాళోజీ నారాయణరావు జీవితం తెలంగాణ ప్రజలకు ఆదర్శప్రాయమని అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాకవి శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.మొదటగా కాళోజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు అధ్యాపకులు నాగోరావు,ఎన్ఎస్ఎస్ పిఓ మాట్లాడుతూ కాళోజీ కవిత్వం ప్రజాసేవ సమాజంపై ఆయన చూపిన ప్రభావం గురించి ప్రసంగించారు.కాళోజి కవితలు సామాన్య ప్రజల గుండెల్లో నినదించేలా ఉండి,సమాజంలోని అన్యాయాన్ని ఎదిరించి తెలంగాణ ప్రజానీకానికి ఎల్లప్పుడూ స్ఫూర్తి వంతంగా ఉంటాయని,ప్రతి ఒక్కరు కాళోజి చూపిన ప్రజాసేవా మార్గాన్ని అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శబనాతరన్నమ్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల కమిటీ ఎన్నిక

**మహా ముత్తారం సెప్టెంబర్ 9(జనంసాక్షి):** భారత జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులుగా కమిటీ ఎన్నిక చేశారు. మంగళవారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మరియు మంథని నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహా ముత్తారం మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షుల నియమం చేశారు. మండల ఉపాధ్యక్షులుగా పసుల శివ, చాట్ల అంజిబాబు, లింగమల్ల సదవలి రావు, కాల్వపల్లి వెంకటేష్ లను ఎన్నిక చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు పూర్ణచందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## కాళోజి జయంతి ఉత్సవాలు



**మహా ముత్తారం సెప్టెంబర్ 9(జనంసాక్షి):** కాళోజి జయంతి ఉత్సవాలు జరిపించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాలేజీ జయంతి ఉత్సవాలు జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి తెలుగు ఉర్దూ ,హిందీ, మరాఠీ, కనడం, ఇంగ్లీష్ భాషల్లో రచయితగా ప్రాముఖ్యత గాన్చడం తెలిపారు. ఆయన చేసిన పనులు మనము కొన్ని అయినా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భూపాలపల్లి సిఐ పై ఫిర్యాదు చేసిన

### ఎమ్మార్పీఎస్ నాయకులు

**భూపాలపల్లి, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ బిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేసిన సమయంలో భూపాలపల్లి టౌన్ సిఐ నరేష్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై లాఠీచార్జి చేసి దురుసుగా దురుసుగా ప్రవర్తించాడని మంగళవారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు . అనంతరం కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ, అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లా డుతూ. శాంతియుతంగా వికలాంగుల వృద్ధుల పెన్షన్ పెంచాలని ధర్నా చేస్తున్న మాపై వృద్దులు వికలాంగులు వితంతువుల పై కూడా లాటి చార్జ్ చేసిన సీఐ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వెంటనే విధుల నుండి తొలగించాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాం బాబు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఈ కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు బొల్లి బాబు మాదిగ , నోముల శ్రీనివాస్ మాదిగ , భద్రయ్య అంత దుపుల సురేష్ మాదిగతదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**బైంసా, సెప్టెంబర్ 09,(జనంసాక్షి):** బైంసా పట్టణంలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాళోజీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య మాట్లాడుతూ ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్న కాళోజీ భావజాలంలో ఎంత లోతైన ఆలోచన కలిగి ఉందని,. కాళోజీ పద్మశ్రీ ,పద్మ విభీషణ్ వంటి బిరుదుల్ని పొందడమే కాదు తమ సమాజ స్థాపనకై వారు ఎంతో కృషి చేశారని,, సమాజంలోని వ్యత్యాసాలను ఎండగాడుతూ అనేకమైన కవితల్ని రచించారన్నారు. తెలుగు సహాయాచార్యులు రాజు మాట్లాడుతూ బడి పలుకుల భాష కాదు పలుకు బడుల భాష కావాలని ,ఉన్నది ఉన్నట్టు చెప్పే వాళ్ళను దూరం చేసుకుంటాం లేనిది ఉన్నట్లుగా చెప్పే వాళ్ళను తేలికగా నమ్మేస్తాం మనం నిజం తెలుసుకునేలోపు నిజాయితీగా ప్రేమించిన వాళ్ళను దూరం చేసుకుంటాం అని వారన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రఘునాథ్ ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ రవికుమార్,. పవన్ కుమార్, భీమ్ రావ్, పీజీ రెడ్డి, శంకర్, గుంత సుధాకర్ , సంతోష్ కుమార్, నహె దా, కల్పన దివ్య రామ్మోహన్ సురేందర్ మజర్ అబ్దుల్లా,కిషన్,శ్రావణ్య అర్షియ ఉజ్మ సమరిన్ వాహిద్ ఇర్ఫాన్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతుల పంపిణీ చేశారు.




## సింగరేణిలో కాలోజీ నారాయణ జయంతి వేడుకలు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** సింగరేణిలో ఘనంగా కాళోజి నారాయణ జయంతి వేడుకలు భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు జయంతి సంధర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కాళోజి నారాయణరావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ. కాళోజి రచనలు, వారి ఆవేదనలతో నిండిన కవి స్వరాలు తెలంగాణ ప్రజల మనసుకు హత్తుకునేలా చేశాయన్నారు . రచనలలో ప్రజల బాధ, నిరంకుశ పాలనకు వ్యతిరేక నినాదాలను రచించారు . తెలంగాణ భాషాభివృద్ధికి ముందు వరుసలో నిలబడిన కాళోజి జీవితాన్ని ప్రతి ఒక్కరికి ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ పోషమల్లు ,ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి డివైపిఎం గుండు రాజు. పర్సనల్ ఆఫీసర్ శ్రవణ్ కుమార్, పర్చేస్ డిపార్ట్మెంట్ అధికారి ప్రదీప్ , జిఎం ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 26వ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభం

భూపాలపల్లి, సెప్టెంబర్ 9 (జనంసాక్షి): సింగరేణిలో 26వ వార్షిక క్రీడా పోటీలు ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణంలోని కృష్ణ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం లో డబ్ల్యూ పి ఎస్ జి ఏ 26వ వార్షిక క్రీడ పోటీలలో భాగంగా హాకీ పోటీలను ఏరియా ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి టి పోశమల్లు ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి టి పోశమల్లు మాట్లాడుతూ..క్రీడలు కేవలం ఆనందం మాత్రమే కాదు, మన ఆరోగ్యానికి, శారీరక దృడాత్వానికి పట్టుదలకి మంచి మార్గం. క్రీడలను పిల్లల నుండి పెద్దల వరకు భాగస్వామ్యం చేసుకొని ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలన్నారు. సింగరేణి సంస్థ క్రీడల ప్రోత్సాహానికి, యువ ఉద్యోగులలో ప్రతిభను వెలికితీసి కోల్ ఇండియా స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య, జనరల్ కెప్టెన్ మెడ మల్లేశ్,హాకీ కెప్టెన్, ప్రసాద్, పాక శ్రీనివాస్, వివిధ క్రీడాల కెప్టెన్లు క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు...

- ప్రిన్సిపాల్ దామెర అనిత.....




**ఆత్మకూరు, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని తన కలంతో తెలంగాణ రాష్ట్ర భాషకు ఒక ప్రాముఖ్యతను సంపాదించిపెట్టాడు అని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. మంగళవారం రోజు ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు.తెలుగు ఉపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ కాళోజీ ఒక గొప్ప ప్రజా కవి,పద్మ విభూషణ్ గ్రహీత,తెలంగాణ వైతాళికుడు.పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది,అన్యభాష నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అంటూ తన కలానికి పదును పెట్టి తెలుగు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. తను నిజాములకు వ్యతిరేకంగా ఎన్నో రచనలు చేశారు.తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం దారబోసాడు అని పలు విషయాలు విద్యార్థులకు తెలియజేశారు.

## ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** చిల్పూర్ మండలకేంద్రంలో చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణ మంగళవారం పురస్కరించుకొని కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా అర్చకులు ఘనంగా నిర్వహించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు- కిరణ్మయి దంపతులు 516 రూపాయలు చెల్లిం చి అష్టదళ పాద పద్మారాధన సేవలో పాల్గొని పూజ జరిపించుకున్నారు. వివిధ గ్రామాల నుండి,పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు రికార్డు అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, రాజశేఖర్,మహేష్, కృష్ణ ఆలయ ధర్మకర్తలమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయి జమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి , దాతలకు కృతజ్ఞతలు తెలియ జేశారు.

**మహనీయుల స్మరణలో భోజనం:** కాళోజీ నారాయణరావు వంటి తెలంగాణ మహనీయుల స్మరణలో సాయి భోజన్ పెట్టడం ఆనందంగా ఉందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. తెలంగాణ ప్రాంతం కోసం, తెలంగాణ భాష.. యాసల కోసం తన కవితల ద్వారా ఉద్య మించిన మహెూన్నత వ్యక్తి కాళోజి నారాయణరావు అని కొనియాడారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరు ద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ సూచించారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ, సేవకులు పోతురాజుల తిరుపతి ఆరెల్లి కుమార్, రాయిశీడం శ్యామ్ రావు దాతలు, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు



**కాసిపేట సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మంగళవారం ప్రజా కవి కాళోజి నారాయణరావు, గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి, ఎంపీడీవో సత్యనారాయణ సింగ్,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీనారాయణ, ఈజీఎస్ ఏపీవో నవీన్ కుమార్, జూనియర్ సహాయకులు తిరుపతి, శ్రీదేవి, ఉపాధి హామీ సిబ్బంది, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగం సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- భారత విద్యార్థి ఫెడరేషన్ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో డిమాండ్ చేశారు



**భూపాలపల్లి, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** భారత విద్యార్థి ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నీ సంఘమిత్ర డిగ్రీ కళాశాల , వికాస్ ఒకేషనల్ కళాశాలలో సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించి, ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీలు వేశారు. జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ,ఫీజు రియంబర్స్మెంట్ ,ఏదైతే విద్యారంగ సమస్యలు ఉన్నాయో వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ కి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని , జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బీఈడీ కళాశాలలో వెంటనే ఏర్పాటు చేయాలని , అధికారంలోకి రాగానే విద్యా రంగానికి 15 శాతం పైన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి విద్యార్థులను మోసం చేసింది అని అన్నారు. పెండింగ్లో స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఉండటం వల్ల డిగ్రీ పూర్తి చేసి పై చదువులకు వెళ్లే విద్యార్థులకు సకాలంలో సర్టిఫికెట్స్ ప్రైవేట్ కాలేజీలో యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వకపోవడం వల్ల వారు చదువు మధ్యలోనే వదిలేసి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు ఈ విషయాలపై ప్రభుత్వాలు స్పందించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ యాసను గౌరవిద్దాం

- ప్రిన్సిపాల్ కాంపల్లి శంకర్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** అమ్మ నుంచి నేర్చుకునే భాష.. యాసల ప్రాధాన్యత ఎనలేనిదని.. అందుకే తెలంగాణ యాసను అందరం గౌరవించుకోవాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ కంబాల మురళికృష్ణ నిర్వహించారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం, తెలంగాణ యాసలో మాట్లాడడం కోసం కాళోజీ నారాయణరావు ఎన్నో కవితలు రాసి ప్రజలను ఉత్తేజితలను చేశారని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. అలాంటి మహనీయుని బాటలో మనమందరం నడవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రణవి, ఆకాంక్ష, వజ్ర సొంతంగా కవితలు రాసి చదివి వినిపించారు. తెలంగాణ యాసలో ఈ కవితలు రాయడం విశేషం. బీకాం ద్వితీయ సంవత్సరం విద్యార్థిని గాయత్రి తెలంగాణ యాసలో మాట్లాడటం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన పెద్ద చెరువు కట్ట కరువైన

## అధికారుల పర్యవేక్షణ





**శాయంపేట ,సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పెద్ద చెరువు కట్ట కబ్జాకు గురైనట్లు బిఆర్ఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోబిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, మైలారం గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై బీటీ రోడ్డు నిర్మాణానికి సీ ఆర్ఆర్ నిధులు కోటి 60 లక్షల రూపాయలు మంజూరు కాగా, కాంట్రాక్టర్ పనులు నిర్వహిస్తున్న క్రమంలో కాంట్రాక్టర్ చెప్పి శాయంపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి తన పొలంలో మట్టి పడకుండా దాదాపుగా 300 ఫీట్లు చెరువు వైపు మొరం పోయించడంతో, మైలారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ముంపునకు గురవుతున్నదని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి , బీటీ రోడ్డు పనులను పర్యవేక్షించి,పనులు సజావుగా సాగేటట్లు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, గడిపే విజయ్, అరికిల్ల ప్రసాద్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాటారం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో

## ఉచిత పశు వైద్య శిబిరం

**కాటారం సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** కాటారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. మూగజీవాలు ఆరోగ్యంగా ఉంటేనే రైతులు వ్యవసాయంలో లాభాలు ఆర్జిస్తారని కాటారం వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. ఈరోజు ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి రైతులకు ఉచితంగా మందులను పంపించేశారు. మండల కేంద్రంలో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రోగాలతో, అంటువ్యాధులతో ఉన్న ఆవులకు, ఎద్దులకు టీకాలు మందులు వేయించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నాలుగు మండలాల రైతుల సంక్షేమానికి ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని చైర్పర్సన్ పేర్కొన్నారు.వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి డైరెక్టర్లు తిరుపతిరావు , శ్రీనివాసరావు రామకృష్ణ ,రమేష్ మరియు సింగ ల్ విండో డైరెక్టర్ల సంఘం అధ్యక్షులు వేముల ప్రభాకర్ రెడ్డి , రైతు సంఘం నాయకులు జీయర్ మల్లయ్య బొక్కల పోసి రెడ్డి ,సారయ్య, సెక్రటరీ లా షరీఫ్, పశువైద్యాధికారి జి రమేష్ మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నె ల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం నెన్నెల మండల కేంద్రానికి చెందిన జంబి చీకటి అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో చెందినట్లు నెన్నెల ఎస్సై కే ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం బీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన దరావత్ రాకేష్ అనే జంబి చీకటిని తన పత్తి చేను కాపలా కోసం తీసుకు వెళ్లాడని, మధ్యాహ్నం చీకటి భార్య పోసాని భోజనం కూడా పంపించిందని వివరించారు. సాయంత్రం అయినా ఇంటికి రాకపోవడంతో దారిలో కూలి పనులకు వెళ్లి వస్తున్న వారికి దారిలో చీకటి టిఫిన్ బాక్స్, గొడ్డలి రోడ్డు మీద ఉన్నాయని, అవి తీసుకొని వచ్చి చీకటి ఇంటివద్ద అందజేశారు. రాత్రి సమయం కావస్తు న్నా చీకటి ఇంకా రాకపోవడంతో చీకటి కొడుకు మల్లేష్ పత్తి చేలలో వెతకగా పత్తి చేలకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న నీటి గుంతలో జంబి చీకటయ్య మునిగి చనిపోయి ఉన్నాడని, మృతుని భార్య జంబి పోసాని పిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కే ప్రసాద్ వివరించారు.

## ఎర్రగుంట చెరువును పరిశీలించిన అధికారులు



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం కన్నాల శివారులోని ఎర్రగుంట చెరువును మంగళవారం అధికారులు పరిశీలించారు. ఎర్రగుంట చెరువు రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో కబ్జాకు గురైందని కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకుల పిర్యాదు మేరకు బెల్లంపల్లి తహసీల్దార్ కృష్ణ, గిర్థవర్ మురళీధర్ రావు, ఇరిగేషన్ డీఈ, ఏఈ, ఇన్స్పెక్టర్ ఎర్రగుంట చెరువును పరిశీలించారు. ఎర్రగుంట చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ కలిపి 14 ఎకరాలు ఉందని, ఎఫ్టీఎల్ లో అక్రమంగా వేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారుల పోల్స్ ఇసుక బస్తాలతో తాత్కాలికంగా గండి పూడ్చి వేస్తామని, ఎర్రగుంట చెరువులోని తొలగిస్తామని అధికారులు తెలిపారు. వారి వెంట కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు ఠాకూర్ మణిరాం సింగ్, ఎండీ చాంద్ పాషా, అంబాల మహేందర్, గోగర్ల శంకర్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలోని పలు సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బెల్లంపల్లి డీఈ రాజన్న తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ బెల్లంపల్లి సబ్ స్టేషన్ లో మెయింటనెన్స్ పనులు ఉండటం వల్ల కన్నెపల్లి ఫీడర్ ద్వారా సరఫరా చేసే బిమిని, కన్నెపల్లి, జనకపూర్, నాయకంపేట, నెన్నెల, లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, విద్యుత్ సరఫరాలో అంతరాయనికి వినియోగదారులు సహకరించాలన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని బెల్లంపల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రాం కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఆటో యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా నుండి ఓల్డ్ బస్టాండ్ వరకు ఇరువైపులా ఆటో పార్కింగ్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆటో పేపర్స్ చేయించు కోవాలంటే, ఆటో ఇన్సూరెన్స్ 8000 భారమైందన్నారు. ప్రభుత్వమే ఆటో ఇన్సూరెన్స్ వెయ్యి రూపాయలకు చేయించాలన్నారు. ఆటో ఫిట్నెస్, పర్మిట్లు, డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్, లర్నింగ్ చేయించాలన్నారు. 2020 లాక్ డౌన్ కు ముందు నుండి ఇప్పటివరకు చాలామంది సీనియర్ ఆటో డ్రైవర్స్ ఆటో డ్రైవింగ్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోకుండా ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం పెనాల్టీ లేకుండా పెనాల్టీ లేకుండా రెన్యువల్ చేయించుకునే అవకాశాన్ని కల్పించాలని అన్నారు. ఇల్లు లేని నిరుపేద ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లు తీసుకొచ్చుకున్న భోజనం తినుట కోసం కాంట చౌరస్తాలో భోజన వసతి కోసం ఆటో భవన్ ఏర్పాటు చేయాలన్నారు.




## ఉప్పరపల్లిలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**- అమృతం లాంటి మాతృ భాషను ఆదరించాలి**
**- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయ**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ అధ్యక్షత వహించగా తెలుగు ఉపాధ్యాయుడు లెంకలపల్లి మొగిలి ఆధ్వర్యంలో కాళోజీ సాహిత్య ప్రస్థానం, ఆయన రచనలలోని సామాజిక స్పృహ, ప్రజల పట్ల ఉన్న అంకితభావం గురించి ప్రసంగించారు. ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్, నృత్య పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. కాళోజీ తెలుగు సాహిత్యంలో ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా రచనలు చేశారన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో తెలంగాణ భాషా వైభవాన్ని ప్రతిబింబించారు. చివరగా పోటిలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, రాగి శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్. మాధవి, గజవెల్లి సుందర్, కె. మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, విద్యార్థులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ మల్టిపుల్ అవార్డు పొందిన చిదిరాల : నవీన్ కుమార్

**తొర్రూర్ , సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** సోమవారం రోజున కె.వి.ఆర్ కన్వెన్షన్ కొంపల్లి. హైదరాబాద్ లో జరిగిన మల్టిపుల్ అవార్డ్స్ 2024 - 25 లో లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ కు 2024 25 లో లైన్స్ క్లబ్ తరపున సేవలు చేసినందుకు ప్రధాన లయన్స్ క్లబ్ తరపున మల్టిపుల్ అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత లైన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తమ్మి రమేష్ కోశాధికారి భోవనగిరి శంకర్ లు మరియు టీం చేసిన సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ వారు చేసిన సేవలు గుర్తించి మల్టిపుల్ అవార్డు కు ఎంపిక చేసి అవార్డు అందించిన 320 ఎఫ్ 2024 - 25 మన ప్రియతమ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి కి కృతజ్ఞతలు.నాకు ఈ అవార్డు రావడానికి ముఖ్య కారకులైన నవీన్ కుమార్ బావ సెక్రెటరీ తమ్మి రమేష్ , సహోదరుడు ట్రెజరర్ బోనగిరి శంకర్ కు కృతజ్ఞ తాభి వందనాలు. వారి సహాయ సహకారాలు మరువలేనిది నాకు దొరికిన ఈ అవకాశం టీం వర్క్ వల్లనే సాధ్యమైంది .ఈ అవార్డు నా ఒక్కడి ది కాదు మన లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ మిత్రు లందరిధి .లయన్ స్టిక్ ఇయర్ 2024 - 25 లో పెద్దల సూచనలు సలహాలు, ముందుండి నడిపించే మన పెద్ద సార్ మన క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కె రాజేందర్ రెడ్డి , తమ్మెర లక్ష్మీనరసింహారావు , రేవూరి వెంకన్న , విశ్వేశ్వర రావు , దామెర సరేష్ , తుమ్మేటి వెంకట రెడ్డి డాక్టర్. యాదగిరి రెడ్డి , కిరణ్ కుమార్ , జెడ్ సి



రేగురి శ్రీదేవి , హెల్త్ క్యాంపులను దగ్గరుండి సక్సెస్ చేసిన మెడికల్ అసోసియేషన్ పెద్దలకు, మరియు ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన లయన్స్ క్లబ్ తొర్రూర్ మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞత అభివందనాలు,మల్టిపుల్ లో మన లయన్స్ క్లబ్ ఆఫ్ తొరూర్. పేరు ప్రతిష్టలు మీ అందరి సహకారంతో వచ్చినందుకు నాకు గర్వంగా ఉంది.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**- ఏఎస్ఐ కుమారస్వామి**

**శాయంపేట ,సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన, మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మారపల్లి క్రాంతికుమార్ విడ్స్ కౌన్సిలర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాయంపేట ఏఎస్ఐ కుమారస్వామి హాజరై మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆర్థిక క్రమశిక్షణ ఎంత అవసరమో అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ముందు జాగ్రత్త మరియు అవగాహన అంతే ముఖ్యమని అన్నారు, ప్రస్తుత సమాజంలో రోజురోజుకు ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, దీనికి కారణం అవగాహన లోపమే అని అన్నారు, మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా సైబర్ నెరగాళ్లు మీరు బహుమతులు గెలుచుకున్నారు అని, లోన్ యాప్స్ క్లిక్ చేయమని మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు, కాబట్టి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు మన బ్యాంకు వివరాలు వారికి తెలపకుండా ఓటీపీలు చెప్పకుండా, తెలియని లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు మత్తు పానీయాలకు దూరంగా ఉండి నిషేధిత ప్యాకెట్లను నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు ద్వారా ఆరోగ్య భీమా మరియు ప్రమాద బీమా లను తీసుకొని మనకు మన కుటుంబాలకు రక్షణగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో విడ్స్ కౌన్సిలర్ మారేపల్లి విజయ కుమార్, ప్రజ్వల్ సంస్థ ఎండి గౌస్, భానుమతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన ఎంపీడీవో నల్ల శ్రీవాణి**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపిడిఓ నల్ల శ్రీవాణి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్, షాదాబ్, టైపిస్టు రజిత, పంచాయతీరాజ్ ఏఈ సృజన్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు చేరాలు, మహేష్, ఆఫీస్ సబార్డినేట్ నీల, పాల్గొన్నారు.



# నేటియువతకు రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ మంగ రాజయ్య ఆదర్శం

ఉద్యోగ విరమణ ఫలాలచెక్కును అందించిన డిఈ రాంబాబు



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 09 ( జనం సాక్షి ) :విద్యుత్ శాఖలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మంగ రాజయ్య నేటియువ తకు ఆదర్శం అని డిఈ ఆపరేషన్ ఘనపూర్ (టిజిఎ న్పిడిసిఎల్) వై రాంబాబు అన్నారు. ఎన్పిడిసిఎల్ పరిధిలో వివిధ హోదాల్లో పనిచేసి గత నెలలో సీనియ ర్ లైన్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగ విరమణ చేసిన మంగ రాజయ్యకు పనిచేసినకాలానికి వారికి న్యాయపరంగా రావాల్సిన ఉద్యోగ విరమణ ఫలాలను (రిటైర్మెంట్ బెనిఫిట్స్) చెక్కును స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో ని డీఈ కార్యక్రమంలో డిఈ ఆపరేషన్ ఘనపూర్ (టిజిఎన్పి డిసిఎల్) వై రాంబాబు మంగళవారం చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ మంగ రాజయ్య సేవలు మరువలేనివని క్రమశిక్షణకు మారుపేరైన అతడు ఉద్యోగ జీవితంలో ఏనాడు అలసత్వంఅనేదే దరిచేరకుండా నిజాయితీగా విధులు నిర్వహించి తనకు అప్పజెప్పిన పనులను నిజాయితీ గా నిర్వహించేవాడని అన్నారు. ఒకానొక సమయంలో ప్రమాదవశాత్తూ కాలికి గాయమై నడవలేని స్థితిలో ఉన్నా కూడా కర్ర సహాయంతో విధులకు హాజరైన సందర్భంమరు వలేనిదని,నేటి యువకార్మికులు మంగ రాజయ్యను ఆదర్శంగా తీసుకుని పనిచేయా లని సూచించారు. ఆపరేషన్ అండ్ మెంటెనెన్స్ సిబ్బంది విధుల్లో అతి జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా నూత న యాప్ లోనే లైన్ క్లియర్ తీసుకొని ఎర్త్ కర్రలను తప్పనిసరిగా ఉపయోగించి పనులు చేయాలన్నారు. ఎర్త్ కర్రలే సిబ్బందికి శ్రీరామరక్ష అని చెప్పారు. పేరుకు పోయిన విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు ఈ కార్యక్రమంలో క్యాష్ సీనియర్ అసిస్టెంట్ మహేందర్,చుకేష్,విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నాయకులు మొహమ్మద్ ఫయాజ్,వీర స్వామి,వాసం శ్రీధర్,వెంకటేష్,లక్ష్మణ్, అన్వర్ పాష సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## ఎస్సై శ్రావణ్ కుమార్



చిట్యాల, సెప్టెంబర్ 9( జనంసాక్షి )రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతీ ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని ఎస్సై శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన క్రీ.శే.సకినాల కుమారస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడి జన్మదినాన్ని పురస్కరించుకొని 'కైలాపూర్ మిత్ర బృందం' ఆధ్వర్యంలో, ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సహకారంతో పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రావణ్ కుమార్ హాజరై ప్రారంభించారు. అంతే కాకుండా రక్తదాతగా నిలిచి యువకులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రక్తదానం ఓ జీవితాన్ని కాపాడే పుణ్య కార్యం అన్నారు. ఆపద కాలంలో దాతలు ఇచ్చినటువంటి రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. రక్తం లేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదాన శిబిరాలు ఒక వరం లాంటివన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలుగా నిలిచిన 30 మంది యువకులు, పోలీస్ కానిస్టేబుళ్లను రక్తదాన శిబిర కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మధువంశీకృష్ణ, నాయకులు పువ్వాటి వెంకన్న, చింతల సుమన్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ అక్షయ్, స్టాఫ్ నర్స్ సౌజన్య, రాజ్ కుమార్, ఆకాష్, ల్యాబ్ టెక్నీషియన్స్ శ్రీకాంత్, సంధ్య, సంతోష్, రాజేందర్ నిర్వాహకులు చింతల మహేందర్, సకినాల రాకేష్, వేముల రాజు, వేముల హరీష్, బోయిని అజయ్, బుద్దారపు రవీందర్, చింతల తిరుపతి, సకినాల కిరణ్, ప్రభాకర్ తదితర మిత్ర బృందం పాల్గొన్నారు.

# లింగగిరి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



చెన్నారావుపేట, సెప్టెంబర్ 9(జనం సాక్షి): మండలంలోని లింగగిరి కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ తెలిపారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం లింగగిరి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా మంద సోమయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా చీకటి చిన్న రాజు, ఉపాధ్యక్షులుగా కూరపాటి సదయ్య,కుక్కల కుమారస్వామి ,ప్రధాన కార్యదర్శులుగాతాదేం ప్రభాకర్, కార్యదర్శులుగా పైండ్ల వెంకన్న, అనుముల సుధాకర్, కోశాధికారిగా బుబ్బెల్లి ప్రసాద్, ప్రచార కార్యదర్శులుగా రాకం సురేష్, సప్పిడి నరేష్,కార్యవర్గ సభ్యులుగా బూడిద చిన్నవెంకటేశ్వర్లు,మంద వేణు, పేరమాండ్ల సారంగం,లింగగిరి యూత్ అధ్యక్షులుగా పసునూరి ప్రణయ్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాడెం కార్తీక్, ఉపాధ్యక్షులుగా మాదారపు రఘు, ప్రచార కార్యదర్శిగా మాదారపు ఎనోష్,ప్రధాన కార్యదర్శిగా మంద అఖిల్,కార్యదర్శులుగా కుక్కల రాజు,మంద చిన్న అఖిల్,కోశాధికారిగా అజయ్కార్యదర్శిగా మేడం రాజులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగరవేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ఉపాధ్యక్షులు ఈర్య నాయక్, కార్యదర్శులు భూక్య మోహన్ నాయక్,మండల్ కాంగ్రెస్ ప్రచారా కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చిందం కుమార్, మాజీ సర్పంచులు చంద్రయ్య, గణేష్, భాస్కర్, వెంకటేశ్వర్లు,మల్లం సాగర్, మల్లం వేణు, దాసరి చిన్న కట్టయ్య, కుక్కల చిన్నమల్లు, ఓరుగంటి ప్రభాకర్, అంబాల శ్రీను, అంబాల కుమార్, జక్కుల సాల్మన్, మాదారపు కోర్నెల్, పులి రాములు, కుసుమ మల్లయ్య, బూడిద కుమారస్వామి, రాకం శ్రీను, బూరుగు సుధాకర్, తాడెం రామ చంద్రు, దాసరి వెంకన్న, తాడేం చిరంజీవి, తాడేం శోభన్, బూరుగు చిన్న సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ కి సూపర్ స్పెషాలిటీ సేవలు



భూపాలపల్లి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):భూపాలపల్లి ఏరియా సింగరేణి హాస్పిటల్ నందు సెప్టెంబర్ 14, 28వ తేదీలలో హైదరాబాదు నుండి మల్లారెడ్డి నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు గుండె, నరాల , జీర్ణాశయ, మూత్రపిండాల వైద్య నిపుణులు, మూత్రపిండాల శాస్త్ర చికిత్స నిపుణులు అందుబాటులో ఉంటారు. ఈ అవకాశాన్ని సింగరేణి కార్మికులు , వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. దీని కొరకు ఏరియా హాస్పిటల్ నందు 14 వ తారీకు చూపించుకునేవారు 11 వ తారీకు నుండి 13 వరకూ, 28 తారీకున చూపించుకునేవారు 25వ తారీకు నుండి 27 తారీకు ముందు డాక్టర్ ను సంప్రదించి రిజిస్టర్ చేపించుకోవాల్సి ఉంటుంది అని ప్రకటన లో తెలియజేశారు.

# జిఎం కార్యాలయంలో ప్రజా కవి కాళోజీ జన్మది వేడుకలు



శ్రీరాంపూర్(జనంసాక్షి): ఏరియా జిఎం కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జన్మదినోత్సవ వేడుకలు ముఖ్య అతిథిగా ఏరియా జిఎం శ్రీనివాస్ పాల్గొనగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణ రావు జీవిత విధానాన్ని,ఉద్యమ పరంగా, సాహితీ దృష్ట్యా తెలంగాణకు అందించిన సేవలను జిఎం వివరించారు. కాళోజీ నారాయణ రావు తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతారని,అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారమని కవిత్వం వ్రాసిన ప్రజాకవి అని హక్కులడిగిన ప్రజల మనిషి అని,ఉద్యమం నడిపిన ప్రజావాది అని, తెలంగాణ ఉద్యమ పితామహుడిగా,ప్రజల గోడుని గీతలుగా మార్చిన గొప్ప కవి,ఉద్యమకా రుడని,ఆయన రచనలు ప్రజల భావోద్వేగాలకు అద్దం పట్టాయని,'నా గొడవ', 'జీవన గీత' వంటి రచనలు సామాన్యుల గొంతుగా నిలిచాయని ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి ఘనంగా గౌరవించిందని తెలియజేసారు. కాళోజీ త్యాగాలను,ఆలోచనలను భావగరి ్భతంగా స్మరించుకొని, ఆయన ఆశయాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం సత్యనారాయణ,జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సందీప్, అధికారుల సంఘం నాయకులు వి దేవేందర్ రెడ్డి, డిజిఎంలు అనిల్ కుమార్,ఆనంద్ కుమార్,ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,లా అధికారి ప్రబంధిత,డివై పిఎం రాజేష్,అకౌంట్స్ అధికారి నరేష్, జిఎం కార్యాలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తన రచనలతో ప్రజల్లో చైతన్యం నింపిన ఉద్యమ కవి కాళోజి: తొర్రూరు తహసిల్దార్ గడీల శ్రీనివాస్



తొర్రూరు , సెప్టెంబర్ 09 ( జనం సాక్షి )తన రచనలతో తెలుగు భాష సంస్కృతిని ప్రప చానికి చాటి చెప్పడమే కాకుండా తన రచనలతో ప్రజలు చైతన్యమై ఆనాటి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో విరోచిత పోరాటం చేయడానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు ఉద్యమ (ప్రజా) కవి కాళోజి నారాయణరావు అని అన్నారు. మంగళవారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ తన రచనలతో ప్రజలను చైతన్యం చేయడమే కాకుండా తాను కూడా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని జైలు శిక్షలను సైతం అనుభవించిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు అని అన్నారు. నేటి యువత కాళోజీ నారాయణరావును ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, ప్రవీణ్ రెడ్డి, కార్యాలయ సభార్డినేట్ దూగుంట్ల శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం కాళోజి జయంతి

**కాళేశ్వరం , సెప్టెంబర్ 10,(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జనం గొడవను తన గొడవగా చేసుకున్న ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి ని పురస్కరించుకొని, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ భాషా దినోత్సవంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో విద్యార్థుల పాటలతో, కాళోజి యాదిలో అనే శీర్షికన కవితా పఠనం చేసి ఆ త్యాగమూర్తికి నివాళులర్పించారు. అన్యభాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అని, పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదని ఇంకొకరు, కాలమ్ము రాగానే కాటేసి తీరాలే అని మరొకరు కవిత్వాలు చదివి అలరించారు. ఒక్కో విద్యార్థి ఒక్కో కాళోజీలా గళమెత్తి స్ఫూర్తి నింపారు. తెలంగాణ భాష యాసలను బ్రతికించటానికి కాళోజి నిరంతరం పోరాటం




చేసారని అంటూ ఇంత చక్కని కార్యక్రమానికి రూపకల్పన చేసిన తెలుగు ఉపాధ్యాయులైన గౌరవేణి రాజయ్య, చల్ల లచ్చయ్య లను ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాదేవపూర్ మండల విద్యాధికారి బి. ప్రకాష్ బాబు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ భాషోత్సవాలలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతి రెడ్డి, దేవేందర్ రెడ్డి, రమేష్, అనిల్ కుమార్, సమ్మయ్య, షాజహా , అనిత , కవిత , కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణలో ప్రభుత్వాల వైఫల్యం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** దేశవ్యాప్తంగా డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, వినియోగం విపరీతంగా పెరుగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టడి చేయడంలో విఫలమయ్యాయని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ విమర్శిం చారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. చిన్నారులు విద్యార్థులు యువకులు, కూలీలు, ఉద్యోగులు డ్రగ్స్ వలన బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మత్తులో రోడ్డు ప్రమాదాలు గొడ వలు,నేరాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. కాలేజీల్లో అవగాహన సదస్సులు నిర్వహించి డ్రగ్స్‌కి బానిసైన విద్యార్థులు ఉంటే సంబంధిత కళాశాలల అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాణిక్యాపూర్ హైస్కూల్‌లో సైకిల్ పంపిణీ



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మరియు కేంద్ర సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన సైకిల్ పంపిణీ కార్యక్రమం భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామంలోని సోమవారం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సీనియర్ నాయకుడు తీగల రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఉద్దేశంతో బండి సంజయ్ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రామోజీ శ్రీనివాస్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య వేణు,గుండేటి సదానందం, బొజ్జపురి పృథ్వీ,తీగల రాజ్ గౌడ్, బూత్ అధ్యక్షులు రామారపు భద్రయ్య, అర్జున్ గణేష్ కార్తీక్ అజయ్ చింతల వేణు పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు,, గ్రామస్తులు,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలను పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే. సుష్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 కాలోజీ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకుంటున్నామని వారి స్ఫూర్తిగా తెలంగాణ భాషను, యాసను, మండలికాన్ని పరిరక్షించడమే వారికి ఇచ్చే నివాళి అని పేర్కొన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణ అభివృద్ధి పై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం పట్టణంలోని పలు కాలనీలలోని పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన

**చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్తులకు చెన్నారావుపేట ఎస్ బిఐ బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్ ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌడిశాల వికాస్ గౌడ్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రజాకవి కాళోజీ కి నివాళులు అర్పించిన ఆర్డీవో వెంకన్న



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి సంద ర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ఘనపూర్ స్టేషన్ నందు రెవెన్యూ డివిజనల్ అధికారి డియస్ వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఆర్డీవో వెంకన్న మాట్లాడుతూ, శ్రీ కాళోజి నారాయణరావు ప్రజా కవిగా తెలంగాణ జీవిత చలనశీలిగా కాళోజి పుట్టుక,చావులు కాకుండా బ్రతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు అని అన్నారు. అతను స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణా ఉద్యమకారుడిగా వారి యొక్క కవిత్వం తెలంగాణ ఉద్యమ చైతన్యాన్ని పెంపొందించి తెలంగా ణ రాష్ట్ర సాధన దిశగా అడుగులు వేయించిందని ఈసందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పరిపాలన అధికారి (డీఏఓ) డి శంకరయ్య,డిప్యూటి స్టాటిస్టికల్ అధికారి శ్రీనివాసరెడ్డి, నాయబ్ తహశీల్దార్లు వేణు కుమార్, సునంద, సీనియ ర్ సహాయకులు డి ఉపేందర్, శ్రీనివాస్, సుష్మ, జూని యర్ సహాయకులు వినోద, వినయ్, స్రుజన్ కుమార్, బంగారి, శ్రీనివాస్, సునీల్, సంతోష్,టైపిస్టు ఎల్లయ్య, రికార్డు అసిస్టెంట్ వి వెకటేశ్వర్లు, సువార్త, కార్యాలయ సబార్డినేటర్లు సారయ్య, అశోక్, సురెందర్,అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**నివాళులర్పించిన ఎంఈఓ బైరి సరళ**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9(జనంసాక్షి):** మండల కేంద్రం లోని ఎంఆర్సి కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కాళోజీ నారా యణరావు పాత్ర గురించి అతని రచనల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే ఎంఆర్సి కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది అల్లం స్వప్న, మంద అశోక్, నర్మెట్ట యాదగిరి, సిఆర్పిలు ముదురుకోల్ల సంపత్, భూక్య స్వామి, కందిక శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం




**మరిపెడ సెప్టెంబర్ 9(జనంసాక్షి):** అన్యాయాన్ని ఎదిరించటమే, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కాలోజీ నారాయణరావు గారికి మనమిచ్చే నిజమైన నివాళి అని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు గారు అన్నారు. కాళోజీ జయంతి తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని మరిపెడ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు సుధా, మంజుశ్రీ, విద్యార్థులకు పద్య పఠనం, వ్యాసరచన, వకృత్వం, చిత్రలేఖనం, నృత్యం, తెలంగాణ కవి పరిచయాలు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయ కార్యదర్శి బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, స్వప్న, ప్రకాష్, శౌరి, ప్రసాదరావు, సారయ్య జహెదా, సురేష్, బాబురావు, అనిత, రాజ కుమారి, పద్మ, శంకర్, సుజాత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

- నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9(జనంసాక్షి):** వేధింపులకు గురి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లబెల్లి మండల తహశీల్దార్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వాంకుడోత్ కల్పన అనే మహిళ ఉద్యోగిని వేధింపులకు గురిచేసి ఆత్మహత్య చేసుకోవడానికి కార కులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారి పై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## నిక్షయ్ మిత్ర సర్టిఫికెట్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు



మహబూబాబాద్ (ప్రతినిధి, సెప్టెంబర్ 9 జనం సాక్షి):మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ అందించిన కాళోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కాళోజీ జయంతి సందర్భంగా నిక్షయ మిత్ర పత్రాలను శాసన మండలి సభ్యులు తక్కెళపల్లి రవీందర్ రావు అందించారు. ఎన్టీఆర్ స్టేడియం లో కాళోజీ నారాయణ జయంతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించిన కాళోజి వాకర్స్ సభ్యులను అభినందించారు. సమాజంలో సమస్యలు గుర్తించి సమాజ సేవ చేస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు క్షయ వ్యాధిగ్రస్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండ మందులు వాడటం సరైన అవగాహనా కలిగి ఉంటే క్షయ వ్యాధిని నిర్మూలించ వచ్చని వారు తెలిపారు వీటితోపాటు న్యూట్రిషన్ ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యానికి మంచి జరుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణు కాళోజీ వాకర్స్ సభ్యులు డోలి సత్యనారాయణ పట్టాభి లక్ష్మయ్య సోమా విష్ణువర్ధన్ మైన నాగయ్య ఆరోగ్య శాఖ సిబ్బంది తోట శ్రీను వంగ అశోక్ అక్బర్ పాషా తదితరులు పాల్గొన్నారు

## పిఆర్టీయూ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించండి



మరిపెడ సెప్టెంబర్ 9(జనంసాక్షి) మరిపెడ మండలంలో పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ 215 మంది ఉపాధ్యాయులతో మండలం లో అత్యధిక సభ్యత్వాన్ని కల్గి ఉన్నదని మండల కేంద్రంలోని ఉపాధ్యాయులకు సంఘ పక్షాన మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం పిఆర్టీయు సంఘానికి ఉన్నందున మండల కేంద్రము లో పిఆర్టీయు సంఘ భవనం కోసం స్థలాన్ని మంజూరి చేయాలని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల సన్మాన కార్యక్రమానికి సీతారాంపురం పాఠశాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ కు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ జాటోత్ రాంచంద్రునాయక్ మాట్లాడుతు ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి పిఆర్టీయూ భవన నిర్మాణానికి స్థలాన్ని మంజూరీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయు సంఘం రాజీ లేని పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయు గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్,సంఘం బాధ్యులు లింగయ్య, రాంమోహన్, సునీల్, యాకయ్య,కరుణాకర్,వెంకన్న, యాదగిరి,రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వని "కాళోజీ" :జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల (ప్రతినిధి, సెప్టెంబర్ 9, జనంసాక్షి .తెలంగాణ ఉద్యమ ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలకు హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం ప్రతిధ్వనిగా కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజలందరికీ సుపరిచితులని అన్నారు. తెలంగాణ వైతాళికుడిగా జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా జీవించాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కాళోజీ జయంతి రోజున తెలంగాణ భాషా దినోత్సవంగా కాళోజీ సేవలను భావితరాలకు తెలిసేలా వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామంలో ఒక గ్రంథాలయం ఉండాలన్నది కాళోజీ ఆకాంక్ష అని, విద్యార్థి దశలోనే నిజాం ఎదిరించి



తెలంగాణలో విద్యా వ్యాప్తికి కృషి చేశారని తెలిపారు. తన రచనలతో ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శంగా నిలిచారని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యా అధికారి



కాసిపేట సెప్టెంబర్ 9 (జనం సాక్షి )కాసిపేట మండలంలోని ముత్యంపల్లి ప్రాథమిక పాఠశాలను, మరియు మోడల్ స్కూల్ హాస్టల్ ను, మంగళవారం,జిల్లా విద్యా అధికారి ఎస్ యాదయ్య,ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ వసతి గృహంలో, మధ్యాహ్న భోజన సమయంలో, సందర్శించి భోజనం రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారని సదుపాయాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ వసతి గృహ కేర్ టేకర్ కు పలు సూచనలు చేశారు. హాస్టల్ కు సంబంధించి ప్రొవిజన్స్ మరియు రిజిస్టర్ రికార్డులను పరిశీలించారు. ఏఎన్ఎం పోస్టింగ్ ఇచ్చినప్పటికీ జాయిన్ అవ్వకపోవడం తో ఆ పోస్టును త్వరలో మరొకరితో భర్తీ చేస్తామన్నారు ఆయన వెంట మండల విద్యా అధికారి ముక్త వరం వెంకటేశ్వర స్వామి ఉన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మండల కేంద్రంలో పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ అనురాధ, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు పొందిన శ్రీదేవితో పాటు మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన పద్మజ, సుధారాణి, శారద, ఎం శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్, ప్రధాన కార్యదర్శి బానోత్ కృష్ణ, నల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు రాలు అంబి వసంత, పిఆర్టియు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు, ఎంఆర్పీలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## మహిళా చైతన్య మే సమాజ మార్పుకు నాంది

### సర్వో దయ సంస్థ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్



ఆత్మకూరు, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):మంగళవారం ఉదయం గూడెప్పాడ్ గ్రామ మహిళా స్వయం సహాయక సంఘాల కు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అన్నారు .ముప్పై సంవత్సరాలనుండి సర్వోదయ సంస్థ. మహిళా సాధి కారత కోసం కృషి చేస్తుందని మహిళలు హక్కులు అవకాశాలను వినియోగించుకోవాలని అభివృద్ధి నీ సాదించాలి అన్నారు. సీసీ అరుణ మాట్లాడు చు అన్ని రంగాలలో మనమే ముందున్నామని. కుటుంబ నిర్వహణ పిల్లల పెంపకం మే కాక ఆర్థికంగా ఎదగాలి ఆడపిల్లల విద్య ఉద్యోగం ద్వారా వారి భవిష్యత్ కు మార్గం చూపాలి అన్నారు. సఖి కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఒకే సెంటర్ లో బాధిత మహిళాలకు సమస్యల నుండి ఉపశమనం దొరుకుతుంది అన్నారు.సమస్యలు ఉన్న మహిళా 181 కు కాల్ చేయాలనీ చూసించారు. ఈ కార్యక్రమం లో కేస్ వర్కర్ భారతి, ఏ యన్ యం ఉమా,సి ఏ లు సాగర్, వనజ, ఏ డబ్ల్యూ టీ సునీత మహిళా సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు జన్మదిన వేడుకలు




మహదేవపూర్ సెప్టెంబర్ 9 జనంసాక్షి ప్రజాకవి కాళోజి నారాయణరావు జన్మదిన వేడుకలను మహదేవపూర్ ప్రభుత్వ కార్యాలయాలలోను ప్రభుత్వం బాలుర పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మీ ప్రభాకర్ రెడ్డి. ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులు శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో కాళోజి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కాళోజీ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది ఈ రాసిన కాలేజీ తన జీవితాన్ని కూడా మొత్తం దేశానికి అంకితం చేశాడని ఎక్కడ అన్యాయం జరిగినా దానిని ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యం చేశాడని నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని అనుభవించాడని కాళోజీ రచనలు ప్రజలు చైతన్యం నింపాయని ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాం క్షను రగిలించి తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహాకవి కాళోజీ అని తెలంగాణ భాషా దినోత్సవం లో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న నిర్వహించడం ద్వారా బాలోజీ సాహిత్య సేవలను స్మరించుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ ప్రకాష్ బాబు. ఉపాధ్యాయులు బి తిరుపతి రెడ్డి. దేవేందర్ రెడ్డి. కాంప్లెక్స్ సెక్రెటరీ కళ్యాణి . రాచర్ల శ్రీనివాస్. పసుల శంకర్ నేత. ప్రధానోపాధ్యాయులు బొమ్మను తిరుపతిరెడ్డి సంపత్ రెడ్డి. ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు. కాలేజీఅధ్యాపకులు. విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

జనంసాక్షి

## అసలైన హిందుత్వ భావాలు కలిగిన ఎమ్మెల్యేపై ఆరోపణలు అర్థరహితం



**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 9, జనంసాక్షి.** హిందూ ఉత్సవ సమితి వేదిక పై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఎమ్మెల్యే ప్రేమ్ సాగరరావుపై అసందర్భంగా మాట్లాడడం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేశం, పట్టణ అధ్యక్షులు వెంకట సాయి పేర్కొన్నారు .మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. హిందుత్వ భావాలు కలిగిన వ్యక్తి , అన్ని మతాలు కావాలనుకున్న వ్యక్తి పెద్దలు ప్రేమ్ సాగర్ రావు అని అయోధ్య రామ మందిరం నిర్మాణం అప్పుడు ప్రతి సంవత్సరము ఉగాది రోజున కొన్ని వేల మందికి అన్నదానాలు చేస్తూ నిత్య హోమాలు చేస్తూ లోక కళ్యాణం కోసం ప్రేమ్ సాగర్ రావు పాటుపడుతున్నారని తెలిపారు . మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు 20 సంవత్సరాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు . ప్రేమ్ సాగర్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసే ముందు మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు వారి తనయుడు విజిత్ రావు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబర్దార్ అని హెచ్చరించారు . మంచిర్యాలకి గూండాయిజం , గంజాయి మొదలు పెట్టింది విజిత రావు అని ఆరోపించారు . ప్రేమ్ సాగర్ రావు చేయబట్టి అల్లర్లు జరుగుతున్నాయని చెప్పడం తగదని, హిందూ ఉత్సవ సమితి సమావేశం సందర్భంలో తూముల నరేష్ ఆలోచించి మైకు లాక్కోవడం వల్ల ఎలాంటి గొడవలు కాలేదని లేకుంటే ప్రేమ్ సాగర్ రావు అభిమానుల ఆగ్రహానికి గురయ్యేవారని పేర్కొన్నారు .

## ఊర చెరువు వద్ద గంగమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు



**పాలకుర్తి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)** ఊర చెరువు మత్తడి పోస్తుండడంతో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం మండలంలోని తొర్రూరు ఊర చెరువును సందర్శించి. నీరు పుష్కలంగా ఉండడంతో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువు మత్తడి తెగిపోయి ఏండ్లు గడుస్తున్న అప్పటి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. మత్తడి మరమ్మత్తు చేసేందుకు రూ. 17 లక్షలు మంజూరి చేసి నిర్మాణం పూర్తి చేయడంతో చెరువులో నీరు పుష్కలంగా ఉందని అన్నారు. 4 ఎల్ కెనాల్ నుంచి నల్లకుంట మీదుగా ఊర చెరువులోకి నీరు చేరడంతో రైతుల్లో ఆనందం మొదలైందని అన్నారు. వ్యవసాయ అభివృద్ధి చెందాలంటే చిన్న నీటి వనరుల్లో నీరు పుష్కలంగా ఉంటేనే పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లావుడ్యా మంజుల, భాస్కర్, నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకాంతరావు, ఎర్రబెల్లి రాఘవరావు. చిలువేరు కృష్ణమూర్తి, బాలరాజు, గోనె కార్తిక్. పులి భాస్కర్. చిలువేరి సంపత్. ప్రభాకర్, వసులాది యాకస్వామి. తదితరులు ఉన్నారు.

## క్లాస్మేట్ కుటుంబానికి స్నేహితులు రూ.20 వేలు ఆర్థిక సహాయం




**పాలకుర్తి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి)** పాలకుర్తి మండల కేంద్రానికి చెం దిన పన్నీరు నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, మంగళ వారం 1997- 1998 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తోటి స్నేహితులు తమ క్లాస్మేట్, మృతుడు నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించి, తోటి క్లాస్మేట్ కుటుంబానికి బాసటగా నిలిచారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పాలకుర్తి పట్టణ కార్యదర్శి పన్నీరు వెంకన్న, తోటి స్నేహితులు ఇండ్ల సునీత, ముత్తోజు అని రాజు, సలేంద్ర సోమన్న, బెల్లి యుగేందర్, కమ్మ గాని మధు, కమ్మగాని అశోక్, ఆవిరినేని పోతన రావు, పెద్దూరి ఎలేందర్, ఎండి మా అశోక్, కమ్మగాని కుమార్, శ్రీనివాస్ నాయక్, నాయిని కరుణాకర్, రమేష్, మృతుడి కుమారుడు, కుమార్తె, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు



**చిట్యాల సెప్టెంబర్ 9 (జనంసాక్షి)** ప్రజా కవి కాళోజీ నారాయణరావును స్ఫూర్తిగా తీసుకోవాలని జూకల్, నైన్ పాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, సుధాకర్ అన్నారు .ఈ మేరకు మంగళవారం మండలంలోని జూకల్, నైన్ పాక పాఠశాలల్లో కాళోజి భాష సేవను స్మరించు కుంటూ ఉపాధ్యాయులు విద్యార్థులు మమేకమై మాతృభాషపై ప్రేమను మరింతగా పెంపొందించుటకై క్విజ్ పోటీలు, కథలు ,కవితలు, పొడుపు కథలు, ఉపన్యాసాలు, తెలంగాణ జానపద నృత్య ప్రదర్శనలు జరిగాయి .విద్యార్థులు ఆవిష్కరించిన ప్రతి ప్రదర్శనలోనూ తెలుగు భాష, సంపద సంస్కృతి ప్రతిధ్వనించింది. తెలంగాణ సంప్రదాయాల గౌరవాన్ని ప్రతిబింబించేలా విద్యార్థులు ఆహ్లాదకరమైన కార్యక్రమాలతో అందరిని ఆకట్టుకున్నాయి. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, సుధాకర్, మాతృభాషోపాధ్యాయులు డాక్టర్ మహ్మద్ రఫీ , గట్టు రఘు సందర్భంగా మాట్లాడారు. కాళోజీ రచనలు ప్రజల్లో చైతన్యం నింపాయని, ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని తెలిపారు. తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాంక్షను రగిలించి తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహాకవి కాళోజీ నారాయణరావు జయంతి రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాష దినోత్సవం గా ప్రకటించినట్లు పేర్కొన్నారు. కాళోజీ చూపిన మార్గంలో సాగితే మన భాష ,మన సంస్కృతి మరింత వెలుగొందుతాయని సూచిం చారు. అనంతరం చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు మ్యాదరి సునీల్ ఉపాధ్యాయ బృందానికి మట్టి తల్లి గురుపూజోత్సవం నిర్వహించి శాలువాలు, పూలమాలలు, మెమొంటోలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు సాయి రెడ్డి, ఉపాధ్యాయులు రాధిక ,రాణి, మమత ,ఉమాదేవి ,రంజిత్ కుమార్, ప్రణీత, పల్లవి ,ప్రవీణ్ కుమార్, రాజయ్య ,ప్రసాద్, రఘునాథ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు జన్మదిన వేడుకలు




**మహదేవపూర్: సెప్టెంబర్ 9 (జనంసాక్షి)** ప్రజాకవి కాళోజి నారాయణరావు జన్మదిన వేడుకలను మహదేవపూర్ ప్రభుత్వ కార్యాలయాలలోను ప్రభుత్వం బాలుర పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు. ప్రభాకర్ రెడ్డి. ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులు శాఖమూరి రవీందర్ ఆధ్వర్యంలో కాళోజి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కాళోజి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది ఈ రాసిన కాలేజీ తన జీవితాన్ని కూడా మొత్తం దేశానికి అంకితం చేశాడని ఎక్కడ అన్యాయం జరిగినా దానిని ప్రశ్నిస్తూ ప్రజలను చైతన్యం చేశాడని నిజాం రాజుకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితాన్ని అనుభవించాడని కాళోజీ రచనలు ప్రజలు చైతన్యం నింపాయని ఆయన జీవితం అందరికీ మార్గదర్శకమని తన కవిత్వం ద్వారా స్వరాష్ట్ర ఆకాం క్షను రగిలించి తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహాకవి కాళోజీ అని తెలంగాణ భాషా దినోత్సవం లో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9న నిర్వహించడం ద్వారా బాలోజీ సాహిత్య సేవలను స్మరించుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ ప్రకాష్ బాబు. ఉపాధ్యా యులు బి తిరుపతి రెడ్డి. దేవేందర్ రెడ్డి. కాంప్లెక్స్ సెక్రెటరీ కళ్యాణి . రాచర్ల శ్రీనివాస్. పసుల శంకర్ నేత. ప్రధానోపాధ్యాయులు బొమ్మను తిరుపతిరెడ్డి సంపత్ రెడ్డి. ఉపాధ్యాయులు ఉపాధ్యా యురాలు. కాలేజీ అధ్యాపకులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కస్తూర్బా లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9(జనం సాక్షి):** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆయన చిత్రపటానికి కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు.అలాగే కాళోజి వేషధారణలో బి.అనూష 9వతరగతి, అంజలి ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులు పలువురిని అలరించారు. ఉపన్యాసములు, కాళోజి కవితలు , కాళోజి పాటలకు నృత్య ప్రదర్శనతో పలువురిని ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇక్బాల్ పాల్గొని బహుమతులను అంది ంచి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు తేజ స్విని, రజిత, రాజ్యలక్ష్మి, పల్లవి, యశోద, సుజాత, మౌనిక, అనిత, సరిత, కవిత, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**మల్లూర్,సెప్టెంబర్09(జనం సాక్షి)**ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో కాళోజి చిత్రపటానికి పూలమాలలతో అలంకరించి గౌరవ వందనాలు అర్పించారు. అనంతరం ఇంచార్జి ఎంపిడిఓ రాంమూర్తి మాట్లాడుచూ ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన మహనుభావులు. ఆయన రచనలు,ఆలోచనలు సామాజిక చైతన్యానికి దారితీశాయి అని అన్నారు.ఈ కార్యక్రమం లో అధికారులు, సిబ్బంది కాళోజి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలనే సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పురుగు మందు పిచికారిలో జాగ్రత్తలు తీసుకోవాలి

### – ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి



**శాయంపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** పురుగు మందులు పిచికారిలో తప్పనిసరిగా పి పి ఈ( వ్యక్తిగత రక్షణ కవచం) లను ధరించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు, మంగళవారం రోజున ప్రగతిసింగారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజ్వల్ రైతుత్పత్తిదారుల సంఘం సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ... రైతులందరూ వివిధ పంటల పై అనేక రకమైనటువంటి పురుగుమందుల పిచికారిలో చేయడం వల్ల శరీర అవశేషాలలో విష ప్రభావాలు లోనై అనారోగ్యానికి తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరిని దృష్టిలో పెట్టుకొని బిసిఐ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వ్యవసాయ సాగులో వ్యవసాయ కూలీలకు పిచికారి చేయునప్పుడు ఈ పి.పి. ఈ.కిట్లను వినియోగించుకొని పంటలపై పిచికారి చేయాలని సూచించారు. ఈ పిపిఈల ఉపయోగం గురించి వివరిస్తూ విష ప్రభావాలను శరీరం పైన సూక్ష్మ రంధ్రాల ద్వారా ప్రవేశించకుండా ఈపిపిఈ కిట్లు ఎంతో గాను దోహద పడతాయని అన్నారు, రైతులు వ్యవసాయ కూలీలు తప్పనిసరిగా ఈ పి పి ఇ లను ధరించి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజ్వల్ రైతు సంఘం ఆధ్వర్యంలో అమలు చేస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ రైతు కూలీలకు ఈ పీ.పీ.ఇ కిట్లు అందించడం జరుగుతుందని వివరించారు, ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రజ్వల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో వ్యవసాయ కూలీలు రైతులు బిసిఐ నియమ నిబంధనలకు లోబడి పని పనిచేస్తూ రసాయనక ఎరువులను ప్రత్యమ్నాయ ఎరువులు వర్మి కంపోస్ట్, సిటీ కంపోస్టులను సంఘం నుంచి కూడా అందించడం జరుగుతుందని ఈ ఎరువులను వినియోగించుకొని రైతులందరూ నాణ్యమైన పత్తిని సాధించాలని నేరుగా మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తిని అమ్మకాలు జరగాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక గారు పాల్గొని రైతులు సైబర్ నేరగాళ్ళ వలలో పడకూడదు అజ్ఞాత వ్యక్తుల కు వ్యక్తిగత సమాచారం ఇవ్వకూడదు లింక్ లను ఓపెన్ చేయరాదు అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎం. ఐ .ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ టెక్నికల్ ఆఫీసర్ ఎండి సాదిక్ పాషా పంచాయతీ కార్యదర్శి కిరణ్ సార్ పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి ,రజిత, గోపాల్ . వివిధ గ్రామాల లీడ్ ఫార్మర్స్ వ్యవసాయ కూలీలు సిబ్బంది గౌస్, సునీల్ ప్రశాంత్, తిరుపతి, భానుమతి, అనిప పాల్గొన్నారు.

# తలమల కోలాంగూడలో వైద్య శిభిరం



**లకెట్టిపేట, సెప్టెంబరు 09 (జనంసాక్షి):** లక్షెట్టిపేట మండలంలోని తలమల గిరిజన గ్రామంలోని ఆదివాసీ కోలాంగూడ లో మంగళవారం నాడు వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించినట్లు వెంకట్రావుపేట వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిభిరం లో ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వారికి చికిత్స అందించామని అలాగే మరో ఇద్దరిని టీబీ అనుమానితులుగా గుర్తించి నిర్ధారణ కొరకు వారిని లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి రెఫర్ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత , వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పిల్లలకు గర్భిణీలకు ఇచ్చే వ్యాక్సినేషన్ పై వారికి అవగాహన కల్పించి మరో 20 మందికి సాధారణ వైద్య పరీక్షలతో పాటు బీపీ , షుగర్ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశామని అన్నారు. ఈ వైద్య శిభిరం లో ఎంఎల్ హెచ్ పి సుమలత , ఏఎన్ఎం మంకుబాయి , పంచాయితీ సెక్రేటరి హరీష్ , హెల్త్ అసిస్టెంట్లు వేణు, గఫూర్ ,ఇసాక్ అహ్మద్ ఆశావర్కర్ బొజ్జుబాయి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

### ఎస్సై దూలం పవన్ కుమార్



**పాలకుర్తి సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని. పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 4 ట్రాక్టర్లను సీజ్ చేసి. పోలీస్ స్టేషన్ కు తరలించి. వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే. ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**ముధోల్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల తెలుగు మీడియం పాఠశాల లో ఘనంగా కారోజి నారాయణరావు జయంతి ఉత్సవాలు మంగళవారం నిర్వహించారు. తెలంగాణ తెలుగుభాష దినోత్సవాన్ని పాఠశాలలో ఘనముగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు గీతా మేడం అధ్యక్ష వహించారు. గీత జ్యోతి ప్రజ్వలన చేశారు. శ్రీ కాళోజీ నారాయణరావు గారి చిత్ర పటమునకు పూల మాలవేసినారు,ఈ సందర్భంగా తెలుగు భాష పై క్విజ్ పోటీలను , నిర్వహించారు.విద్యార్థినిలు తెలంగాణ తెలుగు భాష దినోత్సవ విశిష్టతను తెలిపినారు. విద్యార్థినులు మంచి లఘు నాటి కలను ప్రదర్శించి నారు. తెలుగుభాష గొప్పతనము పై నృత్యాలను చేసినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గీతా శ్రీ కాలోజి గారి జన్మదినమును తెలంగాణ తెలుగు భాషదినోత్సవ ము గా ప్రభు త్వం ప్రకటించడములో ఆనందంగా ఉందని తెలిపినారు. శ్రీ కాళోజీ గారి గురించి వివరించారు కాళోజి తెలంగాణ యాస భాష పై ప్రజల్లో చైతన్య కల్పించారూ.తెలుగు భాష మాండలికంలో ఎన్నో కవితలు ,రచనలు రాశారు. తెలంగాణ భాష ఔన్నత్యం గురించి తపించినారు. తెలంగాణ తెలుగు భాష లో ఉన్నటువంటి మాధుర్యము ఏ భాషలో ఉండదు మన మాతృభాష అయినా తెలుగు భాషలో బాగా రాణించి తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలని కోరినారు.. ఈ సందర్భంగా తెలుగు భాష పై నిర్వహించిన పోటీలలో విజేతలకు , నృత్యాలు కోలాటాలు ప్రదర్శించిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కవిత , స్వర్ణలత , అంజుం పర్వీన్, లక్ష్మీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం ప్రధాన పూజారి మృతి

**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** నల్లబెల్లి మండలం నాగరాజు పల్లె గ్రామ శివారు మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి సమ్మయ్య (80) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. సమ్మయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా వరంగల్ లో ని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమ్మయ్య మృతి చెందాడన్న విషయాన్ని తెలుసుకున్న పలువురు మండల నాయకులు పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు.

# ఎంజెపి బాలుర పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**శాయంపేట, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రంలోని ఎంజెపి బాలుర పాఠశాలలో ప్రజాకవి కాలోజీ జయంతి మరియు తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ రేవతి తెలిపారు. విద్యార్థులకు తెలుగులో పద్య పఠనం, జానపద పాటలు, దేశభక్తి గేయాలు వంటి పోటీలను ప్రిన్సిపాల్ రేవతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరిగిందని తెలిపారు.మరియు తెలుగు భాష ఉపాధ్యాయులను సత్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.

# విజ్ఞాన క్షేత్ర పర్యటనలో విద్యార్థులు



**కొత్తగూడ సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం దొరవారి వేంపల్లి పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా వివిధ పంటలు,మొక్కలు, మొక్కలు పెరిగే విధానం, పంట పండే విధానం పరిశీలన చేశారు. మొదటగా పంట పొలాలను పరిశీలించి అక్కడ పండే పంటల గురించి పంట మొక్కల వివిధ భాగాల పై వాటి సాగు విధానాలు తెలుసుకున్నారు.రైతులు కష్టపడి ఆహారం ఎ లా ఉత్పత్తి చేస్తారో ప్రత్యక్షంగా చూసి పంటల ప్రాముఖ్యతను గ్రహిం చారు. సమీపంలోని అడవిలోకి వెళ్లి అక్కడి చెట్లను పరిశీలించారు. వాటి ఉపయోగాలు, ఔషధ విలువలు, పర్యావరణానికి కలిగించే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. పర్యటన ద్వారా విద్యార్థులు ప్రకృతి వైవిధ్యాన్ని దగ్గరగా అనుభవించారని పాఠశాల ఉపాధ్యాయులు సువర్ణ పాక క్రిష్ణ తెలియజేశారు.

# కాళోజి నారాయణ ఆశయాలను కొనసాగించాలి

**ములుగు, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** కాళోజి నారాయణ జయంతి సందర్భంగా ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణ తెలుగు సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో చేసిన కృషి విశేషమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు ఆచరణలో పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మహేష్ బాబు, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజి నారాయణ కి నివాళులు అర్పించారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** రెబ్బెన సమీప వాగుల నుంచి బెల్లంపల్లి పట్టణానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను మంగళవారం మైనింగ్ అధికారులు సురేష్, రామ్ నరేష్ కన్నాల జాతీయ రహదారి వద్ద పట్టుకొని తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక, మట్టి తరలింపు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని అనుమతులు ఉంటేనే తరలించాలని లేనట్లయితే అట్టి వాహనాలను సీజ్ చేస్తామన్నారు.

# ఉదారత చాటిన పరిమి సురేష్



**ఖానాపూర్ సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి నగదు ఆర్థిక సహాయం అందజేసి మాజీ కౌన్సిలర్ భర్త పరిమి సురేష్ తన ఉదారత చాటుకున్నాడు. మంగళవారం పట్టణంలోని 5వ వార్డు పద్మావతి నగర్ కాలనీకి చెందిన గోపికృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలిసిన పరిమి సురేష్ వెంటనే స్పందించి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. నగదు ఆర్థిక సహాయం అందజేసిన పరిమి సురేష్‌ను పలువురు అభినందించారు. ఆయన వెంట కాలనీవాసులు ఎర్రన్న, కన్నయ్య, రాపల్లి మల్లికార్జున్, శంకరన్న, ఉన్నారు.

# విద్యార్థులందరు సురక్షితం

### – జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత

**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 9, (జనంసాక్షి):** జిల్లాలోని హాజీపూర్ మండలం చందనాపూర్ లో గల తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులందరూ సురక్షితంగా ఉన్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత ఒక ప్రకటనలో తెలిపారు. దోమల నివారణలో భాగంగా పాఠశాల తరగతి గదులలో పిచికారి చేసిన దోమల మందు కారణంగా పాఠశాలలో 6, 7, 8 తరగతులు చదువుతున్న కొంతమంది విద్యార్థులకు అలెర్జీ వచ్చిందని, వారిని సోమవారం రాత్రి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించి మంగళవారం రోజున ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పిల్లల వైద్య నిపుణులతో మాట్లాడి పిల్లలకు వైద్య సేవలు అందించడం జరిగిందని, వారిలో ఒక విద్యార్థికి కళ్ళలో మంటలు ఉన్నందున చికిత్స చడం జరిగిందని, ప్రస్తుతం పిల్లలందరి ఆరోగ్యం సురక్షితంగా ఉందని తెలిపారు.

## రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆడే గజేందర్



**నెరడిగొండ సెప్టెంబర్9 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని మంగళవారం రోజున ఆయన క్వాటర్స్‌లో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవలే నియోజకవర్గానికి నిధులు మం జూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు .నియోజ కవర్గంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన రాష్ట మంత్రి త్వరలో మరిన్ని నిధులు మంజూరుకు సహకరిస్తా అని పేర్కొన్నారు. ఆయన వెంట నాయకులు బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతరెడ్డి యువ నాయకులు యండి సద్దాం మౌలానా తదితరులు ఉన్నారు.

# ఆర్జీయూకేటీలో ఘనంగా కాళోజి జయంతి

**బాసర, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఆర్జీయూకేటీ బాసర తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజల కన్నీళ్లకు తన అక్షరాలను చైతన్య పరిచిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్, విశిష్ట అతిథిగా ఓఎస్డి ప్రొఫెసర్ మురళీధర్షన్ హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ ఆలపించిన తదనంతరం వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ "కాళోజీ సాధారణ కవి కాదు, ప్రజల మనసులోంచి పుట్టిన ప్రజాకవి. ఆయన కవిత్వం పూల పరిమళం కాదు, సామాజిక చైతన్యానికి ప్రతీక. అన్యాయానికి ఎదిరించడం, ప్రజల కోసం పోరాడడం ఆయన జీవన విధానం. తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో నైపుణ్యం కలిగిన కాళోజీ సాహిత్యాన్ని సమాజ మార్పు కోసం ఉపయోగించారు. తెలంగాణ భాష, సంస్కృతి, యాసకు గౌరవం తెచ్చిపెట్టిన ఆయన, మనందరికీ ఒక ప్రేరణా శక్తి" అని అన్నారు."ప్రజల కోసం కవిత్వాన్ని ఆయుధంగా మార్చిన కాళోజీ గారి జీవితం యువతకు ఆదర్శప్రాయం.తెలంగాణ భాషా దినోత్సవం ఆయన జయంతినే జరుపుకోవడం, ఆయన కలల సాకారం" అని తెలిపారు.ప్రజల చేత ప్రేమగా "కాలన్న" అని పిలిపించుకున్న ఈ మహాకవి తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారు .తన కవిత్వం ద్వారా సమాజంలోని చైతన్యం నింపిన మహనీయుడిగా ఆయనను ఈ తరాలు గుర్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు.తెలుగు శాఖలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమముతో పాటు తెలంగాణ సాహితీవేతలను సంఘసంస్కర్తలను స్మరించుకునేందుకు మరిన్ని కార్యక్రమాల ప్రణాళికను రూపొందించాలని శాఖాధిపతి డాక్టర్ రమాదేవిని సూచించారు.ఈ సందర్భంగా ఓఎస్డీ ప్రొఫెసర్ మురళి దర్శన్ కాళోజీ సాహిత్యం, ఆయన సామాజిక స్ఫూర్తి, ప్రజా చైతన్యం గురించి మాట్లాడారు. కాళోజీ నారాయణరావు "నా గొడవ" వంటి



గ్రంథాలతో ఆయన సమాజం ఎదుర్కొన్న సమస్యలను ప్రతిబింబించారు. 1992లో భారత ప్రభుత్వం ఆయనను పద్మవిభూషణ్ బహుమతితో సత్కరించిందనీ తెలిపారు.ప్రజల కోసం, తెలంగాణ కోసం, భాష కోసం తన సమస్త జీవితాన్ని అంకితం చేసిన ప్రజాకవి కాళోజీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ విట్టల్ గారు, విభాగాధిపతి డాక్టర్ రామదేవి గారు, అధ్యాపకులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ రాయమల్లు, పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## విద్యుత్ ఘాతంతో యువరైతు మృతి



**కడెం సెప్టెంబర్ 9(జనంసాక్షి):** కడెం మండలంలోని కొండుకూర్ గ్రామా నికి చెందిన సంగం రాజేందర్ (35) అనే యువరైతు వ్యవసాయ పని చేసుకుంటూ నివసించేవాడు. ఖాళీగా ఉండే సమయంలో సమయం వృధా చేయకూడదని ఒక కొత్త గడ్డి కోసే మిషన్ తెచ్చుకున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన పొద్దుటూరి సంజీవరెడ్డి పొలం ఒడ్ల గడ్డి కోయడానికి మంగళవారం రోజున వెళ్లాడు. మిషన్ తో ఒడ్ల గడ్డి కోస్తుండగా సంజీవరెడ్డి బావికి చెందిన త్రీ హెచ్పి పాత మోటర్ కి కనెక్షన్ ఉన్న వైరు ను రాజేందర్ గమనించకపోవడంతో మిషన్ కి వైర్ కట్ ఐ తగలడంతో రాజే ందర్ అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడెం ఎస్సై సాయికిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు. రాజేందర్ మృతి పట్ల గ్రామస్తులందరూ చిన్న పోయారు. మృతుడికి ఒక కొడుకు కూతురు.

## విజ్ డమ్ హైస్కూల్‌లో ఘనంగా జరిగిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**నర్సంపేట సెప్టెంబర్ 9 (జనంసాక్షి):** తెలంగాణ రాజకీయ, సామాజిక చైతన్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచి సాహిత్యంతో మన ప్రాంత అస్తిత్వాన్ని తట్టి లేపిన ప్రజాకవి, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజి నారాయణరావు గారి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిపి, కాళోజి నివాళులు అర్పించినట్లు పాఠశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ జావేద్ తెలిపారు. పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని నినదించిన ప్రజా కవి, ప్రజల్లో చైతన్య దీప్తిని వెలిగించి వారి గొంతుకగా బతికిన కాళోజి చిరస్మరణీయులని, వారి జయంతి మనందరికీ ఆదర్శనీయమని అన్నారు . విద్యార్థినీ, విద్యార్థులు కాళోజి నారాయణరావు స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని, వీరి జీవితం మనందరికీ ఆదర్శనీయమని సీనియర్ తెలుగు విషయోపాధ్యాయులు రాము . తెలిపారు. తెలంగాణ ఆచార వ్యవహారాలు, భాష, కట్టుబాట్లు ప్రత్యేకమని కాళోజి విశ్వసించినట్లు ఇతర ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, తెలుగు విషయోపాధ్యాయులు రాము, స్వామి, భద్రయ్య, ఉమలత, కల్పన, వీరభద్రయ్య. లతోపాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కళా ఉత్సవ్ -2025 మండల స్థాయి విజేతలు



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 09(జనంసాక్షి):** స్థానిక జడ్పి హెచ్ ఎస్ ఏటూరునాగారం పాఠశాలలో కళా ఉత్సవ్ -2025 సందర్భంగా పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ పోటీలలో సింగింగ్ సోలో విభాగం లో ప్రథమ బహుమతి కె అయితమ్మ 9 వ తరగతి ఏహెచ్ ఎస్ గర్ల్స్ ఏకె ఘనపూర్, డాన్స్ సోలో క్లాసికల్ లో ప్రథమ కె రమ్య శ్రీ జెడ్పి హెచ్ఎస్ ఏటూరునాగారం, ఫోక్ డాన్స్ గ్రూప్ ప్రథమ జెడ్పి హెచ్ ఎస్ రామన్నగూడెం, డ్రాయింగ్ 2డి సోలో ప్రథమ ఏసమీరా 9 వ తరగతి ఏ హెచ్ ఎస్ గర్ల్స్ ఏకె ఘనపూర్ విద్యార్థులు జిల్లా స్థాయి కళా ఉత్సవ్ కి ఎంపికైనారు, ఈ కార్యక్రమం లో న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు రంజిత్ కుమార్, సారంగం లు వ్యవహారించారు, కోడి వెంకట్, పద్మశ్రీ, రవి, సూర్య లు పాల్గొన్నారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వి సాంబశివా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇ ఒ కొయ్యడ మల్లయ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయి కి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా కాళోజి జయంతి

**ఏటూరునాగారం,సెప్టెంబర్ 09(జనంసాక్షి):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం నందు కాళోజీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవం తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ డి నవీన్ అధ్యక్షత వహించి కాళోజీ చిత్రపటానికి పూలమాల ధారణ చేసి నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య మాట్లాడుతూ కాళోజి నా గొడవ సంపుటి గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సంద˙ర్భంగా శ్రీ సత్య సాయి సేవ ట్రస్ట్ వారి సహకారంతో"ప్రస్తుతం మనం అనుసరించే నడవడిక మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది అనే అంశం పై వ్యాసరచన పోటీని తెలుగు, ఆంగ్లంలో విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, రమేష్, జీవవేణి, రాజశేఖర్, శ్రీధర్, భారతి, శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు నిర్మాణ పనులకు అత్యధిక ప్రాధాన్యత

**– గ్రామీణ ప్రాంతాలకు, జిల్లా కేంద్రం లో ప్రతి గల్లి లో రోడ్డు నిర్మాణ పనులు.**
**– మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 09(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలతో పాటు జిల్లా మండల కేంద్రాలలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకున్నదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 163 నుండి మదనపల్లి క్రాస్ రోడ్డు వరకు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయనున్న రోడ్డు వెడల్పు, డివైడర్, సెంటర్ లైటింగ్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ లతో కలిసి మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయడమే కాకుండా ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు పూర్తిస్థాయి లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించిందని వివరించారు. ఇప్పటికే జిల్లా కేంద్రం నుండి పలు గ్రామాలకు వెళ్లే రహదారులను విస్తరించి పనులను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వరకు రోడ్డు పనులను, నాణ్యత లోపించకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పరిష్కారం కోసమే పొలంబాట

**– రాజవరం ఎన్పిడిసిఎల్ ఏఈ గోలి లక్ష్మీ నారాయణ**



**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి ) :** రైతుసమస్యల పరిష్కారం కోసమే పొలంబాట కార్యక్ర మం నిర్వహించడం జరుగుతుందని రాజవరం సెక్షన్ ఎన్పిడిసిఎల్ ఏఈ గోలి లక్ష్మీ నారాయణ అన్నారు. రాజవరం సెక్షన్ పరిధిలోని చిల్పూర్ మండల కేంద్రం లోని వ్యవసాయ క్షేత్రాల్లో మంగళవారం (ఎన్పిడిసిఎ ల్) ఏఈ గోలి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏఈ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు ఆదేశాల మేరకు వారంలో ఒకరోజు రైతుల కోసం కేటాయి ంచి పొలంబాట కార్యక్రమం ద్వారా వ్యవసాయక్షేత్రాల్లో ఉన్నసమస్యలు వదు లుగా ఉన్న విద్యుత్ తీగలు,అవసరాన్నిబట్టి మిడిల్ పోల్లను నాటించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ నియంత్రికల గద్దెలఎత్తును పెంచి ప్రమాదాల నివారణ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులకు వ్యవసాయ విద్యుత్ సరఫరా లో ఉన్న అన్ని సమస్యలను ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వతంగా పరిష్కరించా లనే ఉద్దేశం తోనే పొలంబాట కార్యక్రమం నిర్వహిస్తు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ నీలం ఐలేష్,చంద్ర శేఖర్, రామ్మూర్తి,లైన్మెన్లు గునిగంటి కృష్ణం రాజు,గణేష్,సురేందర్ రెడ్డి,ఐలయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు డ్యాగల సాంబరాజు, అశోక్, అన్మాన్డ్ వర్కర్ రవి, సురేష్, నాగరాజు, రైతులు మోగు లయ్య, రాజయ్య, సదానందం, పాల్గొన్నారు.

## పేకాట స్థావరలపై పోలీసుల మెరుపు దాడి




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేశారు. పేకాట ఆడుతు న్నారని విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక ఎస్సై రాజు సిబ్బందితో కలిసి మంగళవారం దాడులు నిర్వహించారు.దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ. రెండు వేల నగదు, పేకముక్కలు,ప్లే కార్డ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. జూదం ఆడుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై రాజు హెచ్చరించారు.ఈ మెరుపు దాడిలో పాల్గొన్నవారు హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుళ్లు మోహన్ బాబు,కలీం, ఫాష,పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**పాలకుర్తి, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మ డల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ అధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ క్లబ్ బాధ్యులు పబ్బా సంతోష్, శీలా చంద్రశేఖర్, చార్టర్ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి రాఘవరావు, పీఆర్టీ పల్లె పాటి జైపాల్రావు, పీఆర్టీసీ నంగునూరి రవీందర్, సారంగపాణి, నాగమల్ల సోమేశ్వర్, అబ్బాస్ అలీ, ఉదయ్ ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**గణపురం, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** మండల పరిధిలోని పలు గ్రామాలకు సిసి రోడ్లకు మంగళవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంఅని ఎమ్మెల్యే అన్నారు. గణపురం మండల కేంద్రంలోని చర్లపల్లి చింతల నుండి లద్దబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజ పూర్ వరకు రూ.400 లక్షల రూపాయలు. గణపురం మం డల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లద్దబండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు. కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడ బ్ల్యూడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్,పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూర్ శ్రీనివాస్, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎండి చోటే మియా, మాజీ వైస్ ఎంపీపీ విడిద నేని అశోక్, పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**సెప్టెంబర్ 9 వాజేడు (జనంసాక్షి):** వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో కాళోజీ జయంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠ శాల ప్రధానోపాధ్యాయులు లిపోయం ఆనందరావుని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కాళోజీ చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ముందుగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాళోజీ లాంటి మనస్తత్వం కలిసిన వ్యక్తులు అరుదుగా ఉంటారని ఆనందరావు అన్నారు. మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజి నారాయణరావు గారు అని అన్నారు. కాళోజి మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం మండల విద్యాధికారి లితేజావత్ వెంకటేశ్వరరావులి మాట్లాడుతూ కాళోజీ చేసిన సమాజసేవను గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమ ంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లిపోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి ,ఆనంద్ శ్రీకాంత్, కుమార్ బాబు కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్కులి తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ మోడల్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవం



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలంలోని మంగళవారం ముల్కనూర్ మోడల్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఎనిమిది తరగతి విద్యార్థి రాణి రుద్రమదేవి, పాత్రల్లోబ్లేస్సి అనే పది తరగతి విద్యార్థిని తెలంగాణ తల్లి పాత్ర తోవిద్యార్థినుల ఏకపాత్రాభినయాలు ఆకట్టుకున్నాయి. నాటికలు,పాటలు, నృత్యాలు తెలుగు భాష గొప్పతనాన్ని చాటించాయి.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు చేరాల రామన్ 50 పుస్తకాలను పాఠశాలకు బహుమతిగా అందించారు. ప్రిన్సిపాల్ ముజిబూర్ రెహమాన్, ఉపాధ్యాయులు విద్యార్థు లను అభినందించారు.

## కాళోజీకి ఘన నివాళి



**పాలకుర్తి, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ప్రజా కవి, డాక్టర్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అంటూ కాళోజీ గర్వంగా కవితా సారాంశాన్ని ప్రకటించారని తెలిపారు. ఆయన గాందేయవాది అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మాదవ్, చంద్రశేఖర్, కొంరన్న, ఏపీవో మంజుల, సీనియర్ అసిస్టెంట్ రాజగోపాల్, వెంకటేష్. తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు మంజూరు

అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**మహిళా పరిశ్రామికవేత్త లకు 'ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం'పై అవగాహన**

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వీ హబ్ (ఉమెన్ ఇంట్రెప్రెనేర్స్ హబ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటీఈ అండ్ సీ, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జి మహిళలు, మహిళా పరిశ్రామికవేత్తలకు ర్యాంప్ (రైసింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ స్కీమ్) ప్రోగ్రాం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ "మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళాశక్తి లో భాగంగా ఎన్నో ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. దానిలో భాగంగానే వీ హబ్ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపడుతోందని అన్నారు. వీ హబ్ ఇంప్లిమెంట్ చేస్తున్న రాంప్ ప్రోగ్రాం ను సద్వినియోగం చేసుకొని మహిళలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, వీ హబ్ సిఈఓ సీత పల్లచోళ్ళ, అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, మహిళా పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ ఎంఎస్ఎంఈ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ ప్రోగ్రాం ద్వారా మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ లకు బిజినెస్ యక్సలరేషన్ సపోర్ట్ అందనుంది. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ బిజినెస్ అభివృద్ధిని వేగవంతం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని వీ హబ్ సిఈఓ సీత పల్లచోళ్ళ తెలిపారు. దీనిలో భాగంగా టెక్స్టైల్స్, ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యుఫాక్చరింగ్, హస్తకళలు వంటి రంగాల్లోని వ్యాపారులకు బిజినెస్ నైపుణ్యాలపై శిక్షణ, ప్రొడక్ట్ డెవలప్మెంట్ %డ% డైవర్సిఫికేషన్, బ్రాండింగ్ %డ% మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్, ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతు అందనుంది అని వీ హబ్ సోషల్ ఇంపాక్ట్ %డ% ఎంట్రప్రెన్యూషిప్ విభాగం డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈ ప్రోగ్రాం పైన అవగాహన కల్పించి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ, డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, ప్రాజెక్ట్ మేనేజర్ తాజ్దర్, గురు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్, మనీష్, సౌమ్య, జీఎం ఇండస్ట్రీస్ సిద్దార్థ రెడ్డి, అడిషనల్ డిఆర్డీఓ శ్రీనివాస్, డిపిఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కొట్టిన ఎస్సై రాజేష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి



- కోనాపురం మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల నారాయణరెడ్డి...

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** యూరియా కోసం బారులు తీరి నిలబడిన రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ కొట్టిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కోనాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోనాపురం గ్రామంలోని గోదాం వద్దకు 444 యూరియా బస్తాలు వచ్చాయని తెలుసుకున్న రైతులు మంగళవారం తెల్లవారుజామున నుండే బారులు తీరి నిలబడ్డారన్నారు. అక్కడికి చేరుకున్న చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి క్యూలైన్ లో నిలుచొని ఉన్న కోనాపురం గ్రామానికి చెందిన రైతు తాండ్ర స్వామి, బాల్ నాయక్ తండా కు చెందిన లావుడియా నరసింహతో పాటు తదితర రైతులను కర్ర సహాయంతో తీవ్రంగా కొట్టాడన్నారు. రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ కొట్టిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి పై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నాయక్ పోడు కాలని పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** మండలంలోని నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొమ్మెర సతీష్, పాఠశాల ఉపాధ్యాయురాలు జాటోత్ పద్మ, సిసిహెచ్ వెంకటమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివునిపెల్లిలో మెడికల్ షాప్‌పై కేసు

**స్టేషన్ ఘన్పూర్, సెప్టెంబర్ 09 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివుని పెల్లిలో గల మెడికల్ షాప్ లపై జనగామ డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సమాచారం మేరకు డ్రగ్ అండ్ కాస్మెటిక్ చట్టం 1940 లోని రూల్ 65 ని ఉల్లంఘించినందుకు శివుని పెల్లి లోని శ్రీ విఘ్నేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్ పై కేసు నమోదు చేయ డం జరిగిందని డ్రగ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మెడికల్ షాపులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగు తుంది అని అన్నారు.

## మహిళా శక్తి పథకం ద్వారా మత్స్యశాఖ వారి ఆర్థిక సహాయం



**ములుగు, సెప్టెంబర్ 09(జనంసాక్షి) :** మంగళ వారం కలెక్టరేట్ ఆవరణ లో మహిళా శక్తి పథకం ద్వారా మత్స్య శాఖ వారి ఆర్థిక సహాయము తో రెండు మొబైల్ ఫిష్ ఔట్లెట్ లు ఇద్దరు మత్స్య కార మహిళలు ఈక పద్మ, కట్ల శిరీష లకు గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఒక్కొక్క మొబైల్ ఫిష్ ఔట్లెట్ ఖరీదు 10 లక్షల రూపాయలు, ఇద్దరు మహిళలకు 60% సబ్సిడీ తో వాహనాలు పంపిణీ చేయడము జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమము అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు, డిఆర్డీఓ శ్రీనివాస్ రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి టి సల్మాన్ రాజు, మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, లబ్ధిదారులు, మత్స్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాల అంబాసిడర్‌గా మారిన కేటీఆర్

ఏర్పాటైయ్యింది. ఈ క్రమంలో పంచాయతీ పద్దు నుంచి మున్సిపాలిటీ శాఖలోకి కార్మికులను మార్చి జీతాల చెల్లింపు ప్రక్రియ కొనసాగుతోంది. మంచి నీళ్లు అనుకుని పొరపాటున పురుగుమందు తాగానని మైదం మహేష్ స్వయంగా చెప్పిన రికార్డులు ఉన్నాయి. అయినప్పటికీ దాన్ని రాజకీయంగా వాడుకోవడం, శవ రాజకీయాలు చేయడం కేటీఆర్ కే చెల్లింది. కేటీఆర్ పదేపదే అబద్దాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ఒక అబద్ధాన్ని నూరుసార్లు చెప్పి నిజమని నమ్మించడమే గోబెల్స్ పాఠం. కానీ కేటీఆర్ దానిని మించి పోయాడు. కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు తన సొంత నియోజకవర్గంలో సర్పంచ్ లు, కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు పట్టించుకోలేదు. ముగ్గురు పిల్లలున్నారని ఆదుకోవాలని ఓ తల్లి విజ్ఞప్తి చేస్తే..నా కోసం పిల్లల్ని కన్నావా అని అవమానాలకు గురి చేశాడు. అలాంటి కేటీఆర్ ఇప్పుడు అధికారం పోగానే ప్రజల మీద కపట ప్రేమ ప్రదర్శించడం హాస్యాస్పదం గా ఉంది. మైదం మహేష్ విషయంలో కేటీఆర్ అబద్దాలు మానుకొని నిజాల మీద బతకాలి. మైదం మహేష్ కుటుంబానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, జిల్లా పార్టీ కార్యదర్శి యాసం రవీందర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటోజు శంకర్ చారి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుక్కల నాగరాజు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ షకీల్ అహ్మద్, మాజీ వార్డు సభ్యులు ఓడ రాజు, మైనారిటీ నాయకులు జాఫర్ పాషా, బందారుపల్లి మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి, ములుగు పట్టణ ఉపాధ్యక్షుడు గందె రాజు, జిల్లా నాయకులు లక్కీ, పత్తిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ధారవత్ సారయ్య, యూత్ నాయకులు చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలి

- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా





**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి):** తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వాకుడోత్ కల్పన ఆత్మహత్యాయత్నానికి కారకులైన కాంగ్రెస్ నాయకులను వెంటనే శిక్షించాలని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ది స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళ ఉద్యోగి కల్పనను లైంగిక వేధింపులకు గురిచేసి ఆమె ఆత్మహత్యాయత్నానికి పాల్పడేలా చేసిన వారిపై సుమోటో కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే గానీ, ప్రభుత్వ ఉన్నత అధికారులు గానీ ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. తోటి ఉద్యోగికి ప్రమాదం ఉందని తెలిసినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తహసిల్దార్ ముప్పు కృష్ణ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కల్పనకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పాలెపు రాజేశ్వరరావు, గందె శ్రీనివాస్ గుప్తా, రాజారాం, అమరేందర్, తిరుపతి, యువరాజ్, మోహన్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలని బీజేపీ డిమాండ్....**



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో మంగళవారం అంబేద్కర్ కూడలి వద్ద మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ కాంగ్రెస్ డాం డాం అనుకుంటూ పెద్ద ఎత్తున రాస్తారోకో తీవ్ర ఆందోళన చెలరేగింది. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతాంగ సమస్యలు,ముఖ్యంగా యూరియా కొరతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మండల బీజేపీ శ్రేణులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిలర్ మెంబర్ పైడిపల్లి పుదిరాజ్ మాట్లాడుతూ,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతాంగానికి యూరియా కొరత సమస్యను సృష్టించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,కేంద్ర ప్రభుత్వం సరిపడా ఎరువులను కేటాయించినప్పటికీ వాటిని సక్రమంగా పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బం గడపే రాజకీయం మానుకుని రైతుల సమస్యలను నిజాయితీగా పరిష్కరించాలని ఆయన హెచ్చరించారు.అనంతరం సమాచారం తెలుసుకొని వెంటనే ముల్కనూర్ ఎస్సై రాజు పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొని నాయకులను స్టేషన్ కు తరలించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్,చిదురాల రమేష్, ఊసకోయిల కిషన్,గుండెల్లి సదానందం,బొజ్జపురి పృథ్వీరాజ్, కంకల సదానందం,నిశాంత్ ముద్దసాని వీరన్న దొంగల రాణా ప్రతాప్ గద్ద రాజేందర్,సింగం రాజేందర్, బైకన్ అఖిల్,అలుగు భాస్కర్,చొప్పరి నవీన్ బోడ రమేష్,ఉదయ్ గుంటి ప్రవీణ్ తదితర బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకుస్థాపనలు



**టేకుమట్ల సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** టేకుమట్ల మండలం అంకుశాపూర్ గ్రామంలో అంకుశాపూర్ నుండి సుబ్బక్కపల్లి వరకు రూ.10 లక్షలు, రామకృష్ణాపూర్(టి) ఆర్ అండ్ బి రోడ్డు నుండి అంకుశాపూర్ వరకు రూ.10 లక్షలు, రామకృష్ణాపూర్(టి) నుండి వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డు రూ. ఒక కోటి రూపాయలు వెలిశాల గ్రామంలో రూ. 20 లక్షలతో కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.